శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్



**నెల్లూరు,నవంబరు14 ప్రభాతవార్త-విద్య** జాతీయపొగాలకు నియంత్రణ దినోత్సవంలో భాగంగా వైద్యఆరోగ్యశాఖ, పోలీసు,విద్య,మున్సిపల్, పాంచాయితీరాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక మద్రాసుబస్టాండు సెంటర్‌లోని రావూస్, కృష్ణచైతన్య కళాశాలల ప్రాంతాల్లో ప్రత్యేకడ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికంగా పొగాపు ఉత్పత్తులను విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేసి పొగాకు ఉత్పత్తులను కనుగోన్నారు. అదికమొత్తంలో పొగాకు ఉత్పత్తులు కల్గిన దుకాణదారులకు చలానాలను విధించారు. పొగాకు వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ కుమార్, ఎం.హాసిని, జి.వెంకటేశ్వర్లు, డిసిఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మండల పూజలను జయప్రదం చేయండి

**నెల్లూరురూరల్, నవంబరు14 ప్రభాతవార్త** నగరంలోని వేదాయపాలెంలో వేంచేసిఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలో ఈనెల 17వ తేదీ నుండి డిసెంబరు నెల 27వతేదీ వరకూ జరుగనున్న మండల పూజా కార్యక్రమాలను జయప్రదం చేయాలని శ్రీస్వామి అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షులు జి శేషగిరిరావు తెలిపారు. 17వ తేదీన జరిగే అంకురార్పణ కార్యక్రమానికి వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకరరెడ్డి, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, వైకాపా కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు ముఖ్యఅతిధులుగా విచ్చేస్తారన్నారు. భక్తులకు ప్రతిరోజూ అన్నదానం జరుగుతుందన్నారు. పది రోజుల పాటూ పడిపూజలుంటాయన్నారు. మాలాధారణ స్వాములకు వసతి సౌకర్యంతో పాటూ మధ్యాహ్నం, రాత్రి వేళ బిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. స్వాములు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులు విరివిగా మండల పూజా కార్యక్రమాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప సేవా సమాజం కార్యదర్శి కెవి రత్నం, కోశాదికారి గడ్డం రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంటివైద్యశిబిరం ముగింపు వేడుకలు




**ఆత్మకూరు,నవంబర్14,ప్రభాతవార్త:** రక్షణశాఖ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి స్వగ్రామమైన మండలంలోని మహిమలూరులో నిర్వహిస్తున్న చెన్నైకి చెందిన శంకర్‌నేత్రాలయం వారి ఆధ ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా కంటి వైద్యశిబిరం సోమవారంతో ముగిసింది. ఈసందర్భంగా శిబిరం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో 1390మందికి కంటి వైద్యపరిక్షలు నిర్వహించారు. 154మందికి వైద్యపరిక్షలు నిర్వహించారు. వర్షం కారణంగా నిలిచిపోయిన మరో వందమందికి పైగా కంటి ఆపరేషన్లు త్వరలోనే చెన్నై శంకర్ నేత్రాలయ లో త్వరలోనే నిర్వహిస్తామన్నారు.

## రసాభాసగా గ్రామపంచాయతీ సమావేశం

**చేజర్ల,నవంబర్14,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీ సమావేశం సోమవారం రసాభాసగా సాగింది. చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వార్డు సభ్యులతోపాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు. అయితే సభ్యులు కాని వారు సమావేశం నుంచి వెళ్ళిపోవాలంటూ పంచాయతీకార్యదర్శి రామయ్య పేర్కొన్నప్పటికీ బయటకు పోకపోగా సమావేశం రసాభాసగా సాగింది. ఒకరినొకరు దూషించుకుంటూ వివాదాలకు దిగారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సమావేశం సక్రమంగా జరిగేలా సభ ్యులు కానివారిని బయటకు పంపారు . వైఎస్‌ఆర్‌సిపిలోనే రెండు వర్గాలు కావడంతో వీరిరువురి మధ్య వివాదం జరిగింది. మొదటినుంచి చేజర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా ఎవరైనా వెళ్ళడం ఆనవాయితీగామారింది. మండల అధికారయంత్రాంగం కానీ, ఎంపిపికానీ సభ్యులు మాత్రమే సమావేశానికి హాజరు కావాలన్న సందేశాన్ని ఇవ్వకపోవడం నిబంధనల ప్రకారం సమావేశాలను నిర్వహించకపోవడం వలనే ఎవరుబడితేవారు సమావేశాలకు హాజరవుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి సాధారణ సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు మాత్రమే హాజరయ్యేలా చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## చిన్న బిడ్డలపై అత్యాచారాలు దుర్మార్గం

**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారం జరగడం అతి దుర్మార్గం, కిరాతకమని, అత్యంత బాధాకరమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో ఒవెల్ పాఠశాలలో పిఆర్‌ఓ అత్యాచారానికి గురై చికిత్స పొందుతున్న బాలిక, ఆ పాప తల్లిదండ్రులను అబ్దుల్‌అజీజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని తండ్రి చంద్రబాబు చదువుకున్న వారు కావడంతో ఇది ఇంకొకరికి ఇలా జరగకూడదనే ఆలోచనతో ఈ కిరాతకాన్ని బహిర్గతం చేయడం జరిగిందన్నారు. అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారని, తమ బిడ్డకు ఇలా జరగడం చెప్పుకోవడానికి ఎవరికి సంతోషంగా ఉండదని, స్వతహాగా జరిగితే తప్ప దాని పర్యావసనాలు ఎవరికి అర్థం కావని ఆ తండ్రి చెప్పడాని ఆయన బాధపడ్డాడు. రాజకీయ నాయకులు తమ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఏ పక్క బరువు ఉంటే ఆ పక్క వారికి మద్ధతుగా మాట్లాడడం అత్యంత బాధాకరమని అబ్దుల్ అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే యాజమాన్యంతోపాటు, ప్రభుత్వం కూడా ఎన్నో చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. బేటి పడావో బేటీ బచావో అని అంటున్నామని ఆడబిడ్డలను కాపాడాలంటే ఆడబిడ్డలకు విద్యార్థి దశ నుంచే అత్యాచారాలపై కౌన్సిలింగు ఇవ్వాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. దీనిపై కలెక్టర్ సరైన నిర్ణయం తీసుకుని నిందితుడికి తగిన గుణపాఠం చెప్పి శిక్షించాలని, ఆ గుణపాఠంతో ఇకపై ఎవరు కూడా అలాంటి చర్యలకు పాల్పడకూడదని ఆయన అన్నారు. అత్యాచారం ఎవరు చేసినా జైల్లో పెడతాం, పెనాల్టీలు వేస్తాం అనడంకాదని, తల్లిదండ్రులు వారి బిడ్డలని ధైర్యంగాఇ స్కూల్‌కి పంపాలంటే ఏ విధంగా చర్యలు తీసుకోవాలో కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కలెక్టర్, ఎమ్మెల్లే, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చి లెటర్ రాసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకే కాక అందరికి కూడా నమ్మకం కలిగేలా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరామర్శలో ఆయనతోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, నగర నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకుడు సాభిర్‌ఖాన్, నెల్లూరు పార్లమెంటు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి.సుధాకర్, కప్పిర.రేవతి, రమేష్‌చౌదరి, ఇజ్రాయేల్, చెంచయ్య, రసూల్, సోమశేఖర్‌రెడిడ, నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం



**అనంతసాగరం,నవంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల లోని సోమేశ్వరాలయంలో సోమవారం మూడవ కార్తీక సోమవారాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు తెల్లవారుజామున పెన్నానదిలో స్నానమాచరించి ఆలయంలో కార్తీకదీపాలు వెలిగించి తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త లు , మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయం చుట్టూ ప్రదక్షణం చేసేందుకు ట్రాక్ ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ వెంకరెడ్డిని ఆలయ ధర్మకర్తలు ఉప్పల విజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు.

## దామరమడుగు స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం




**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని దామరమడుగు జిల్లా పరిషత్ పాఠశాల నందు సోమవారం బాలల దినోత్సవ వేడుకలనునిర్వహించారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతు నెహ్రూ దేశానికి సుపరిపాలన అందించారని శాంతి,సౌభ్రాతృత్వం,సమానత్వం చాటారని ఇందుకు ప్రతి ఒక్కరం అదే బాటలో పయనించాలని ఆయన తెలిపారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఓబుల్‌రెడ్డి, కృపాల్, కృష్ణమోహన్, నాగజ్యోతి, రమాదేవి,అక్బర్,శీనయ్య,రవి,ఖారద్‌షా, ఇంతియాజ్, బాస్కరయ్య, చెన్నయ్య, కుమారి, వ్యాయమోపాద్యాయులు పిపి నరసయ్యలు పాల్గోన్నారు.

## డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి నెల్లూరు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడంలో భాగంగా సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ రాకను పురస్కరించుకుని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగరవ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామికి కమిషనర్ వివరించారు.

# ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 14, ప్రభాతవార్త:** జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలని జిల్లా అధికారులను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల స్థితిగతులపై జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, జిల్లా అధికారులతో నెల్లూరు నగరం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి, మాగుంట లేఅవుట్, రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జిలలో నీరు నిలిచి రాకపోకలకు చాలా అంతరాయం కలిగిందని, ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించి భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కావలి ప్రాంతంలో భారీగా వర్షం కురిసి ఇళ్లలోకి నీరు వచ్చాయని అక్కడ నీటిని తొలగించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలిపారు. దెబ్బ తిన్న పంచాయతీరాజ్, రహదారులు భవనాల రహదారులను గుర్తించి వవెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. దాదాపు మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున కూలికి పోయే వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవాలన్నారు. వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. వర్షం తగ్గాక వ్యవసాయ ఉద్యాన శాఖల ద్వారా వంట నష్టం అంచనాలను తయారు చేసేందుకు సిద్ధం కావాలని, అవసరమైతే సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు. వరదనీరు పంట పొలాల్లోకి రాకుండా చర్యలతో పాటు ఎఫ్‌డిఆర్ పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే పూర్తి చేయాలన్నారు. నగర, గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్థు జాగ్రత్తలు చేపట్టాలని, ముఖ్యంగా పారిశుధ్యం సజావుగా జరగాలని, ఎక్కడ మంచినీరు కలుషితం కాకుండా చూడాలని సూచించారు. విద్యుత్ లైన్లు ఎక్కడ కూడా క్రిందికి జారి మనుషులు, పశువులు ప్రమాదానికి గురి కాకుండా అన్ని ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ పరిధిలో తాజాగా నష్టం అంచనాలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ ద్వారా నివేదిక పంపాల్సి ఉంటుందని వివరించారు.

**ఓవెల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై తీవ్రమైన చర్యలు...**

నెల్లూరులో ఓవెల్ పాఠశాలలో చిన్నారి బాలికపై జరిగిన అత్యాచార సంఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని జిల్లాలో మరెక్కడ పునరావృతం కారాదని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. జరిగిన సంఘటనపై లోతుగా విచారించి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని విద్య, పోలీసు శాఖల అధికారులను ఆదేశించారు. సంఘటన జరిగిన పాఠశాలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో మరలా ఈ పాఠశాల నిర్వహణకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని అధికారులకు సూచించారు. జిల్లాకు మరోసారి భారీ వర్ష సూచన ఉన్నందున జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం అందరూ అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు, ప్రతిభా పాటవాలకు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు,కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ముగ్దులయ్యారు. విద్యార్థుల్ని అభినందించారు. కావలి ముసునూరులోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు సోమవారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ తిలకించారు. ప్రదర్శనల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన రామాయణ ఘట్టాలు కలెక్టర్‌ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి డిఎస్పీ యం.వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు ప్రిన్సిపాల్ వి.చంద్రజ్యోతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు



**వెంకటాచలం నవంబర్ 14 ప్రభాతవార్త** మండల పరిదిలో కంటేపల్లిలో గ్రామంలో గడప గడపకు కార్యక్రములో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పాల్గోన్నారు.జోరు వానలో కూడ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లీ ప్రజలను పలకరించి సమస్యలను అడిగి తెలుచుకోని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అదికారులను అదేశించారు.కంటేపల్లి గ్రామంలో ప్రతి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇళ్ల పట్టాలు పంపిణి చేసి గృహాలు నిర్మిస్తామన్నారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడులేని విదంగా అభివృద్ది సంక్షేమా కార్యరకములకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.పేదవాడి ముగింటికి సచివాలయ వ్యవస్ద ద్వారా నేరుగా పదకాలను అందజేయటం జరుగుతుందన్నారు.ఈకార్యక్రములో సర్పంచ్,ఎంపీటి సభ్యులు నాయకులు వెంకటేశ్వర్లు కిరణ్ రమేష్,శ్రావణ్ తదితరులు పాల్గోన్నారు.

## ముప్పు ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 14, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత తెలియజేశారు. స్థానిక వైఎస్‌ఆర్ కాలనీ, శ్రామిక నగర్, రెవెన్యూ కాలనీల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి కమిషనర్ సోమవారం పర్యటించారు. వరద ప్రభావంతో దెబ్బ తిన్న కల్వర్టులు, కాలువలకు త్వరితగతిన మరమ్మతులు ప్రారంభించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వరదనీరు నిలవకుండా అన్ని లోతట్టు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలని, అవసరమున్న ప్రాంతాల్లో మోటార్ల ద్వారా నీటిని తోడివేయాలని సూచించారు. వరద ప్రభావానికి గురైన ప్రాంతాలను గుర్తించి వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను సూచించారు. వరద ప్రభావ సమస్యలను స్థానిక సచివాలయం లేదా కార్పొరేషన్‌కు సమాచారం అందించి తగిన సహాయం పొందాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అకాల వర్షంతో రైతన్నల బేజారు



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా వర్షపునీటితో నిండిపోయాయి. వ్యవసాయ సీజన్ ఆరంభం కావడంతో పలు ప్రాంతాల్లో రైతన్నలు నార్లు పోసి నాట్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ వర్షం కారణంగా ప్రస్తుతం నాట్లు వేసిన వరి పొలాలు పూర్తిగా వర్షపునీటితో నిండిపోయాయి. పలు ప్రాంతాల్లో ఇరిగేషన్ కాలువలు ఆశించిన మేర పూడిక తీయకపోవడంతో పొలాల్లోని వర్షపునీరు పోక రైతన్నలు ఇబ్బంది పడాల్సి న పరిస్థితి ఏర్పడింది.

దీంతో పాటు స్టాబీడికాలనీ ప్రాంతంలో ఓ ప్రాంతంలో నివాసం ఉంటున్న 30 సంచార జాతుల కుటుంబాల గృహాలు పూర్తిగా నిండిపోయాయి. సమాచారం తెలుసుకున్న అధికారులు, వైసీపీ నాయకులు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా తగు చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో మురికి కాలువలు సైతం పొంగి ప్రవహించాయి. దీంతో పాటు సిమెంట్ రోడ్లపై వర్షపునీరు పొంగి ప్రవహించింది. ఈ అకాల వర్షం కారణంగా కూలీలకు పనులు లేక ఇబ్బందులకు గురయ్యారు.

## వర్షపాతం మెట్టపంటకు మేలు చేకూర్చింది



**పొదలకూరు నవంబర్ 14 ప్రభాతవార్త** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పొదలకూరు మండలంలో సాగులో ఉన్న పత్తిపంట అలాగే 6 వందల ఎకరాలలో మెట్ట పంటలైన మినుము,కందిపైర్లకు నీటి తడి అవసరం చేకూరి మెట్టు పంటకు మేలు జరిగిందని మండల వ్యవసాయాధికారి వాసు పేర్కొన్నారు. అలాగే వరి మొదులు 15-20 రోజుల వయస్సున్న వాటికి ఎటువంటి నష్టం జరగలేదని అన్నారు.గత 5 రోజులలో పోసిన వరి మడులు మొనక జరగడం అయిందని తెలిపారు. మండలంలోని బిరద వోలు,తోడేరు,నరుకూరు,డేగపూడిలో సాగులో ఉన్న ప్రత్తిపంటకు,వరి నారుమడులను మండల వ్యవసాయాధికారి ఏ.వాసు వ్యవసాయ సహాయక సంచాలకులు శివనాయక్ మరియు ఎఆర్ఎస్ పొదలకూరు ప్రదానశాస్త్రవేత్త,ఓ వెంకటేశ్వర్లు మరొక శాస్త్రవేత్త సంతోష్‌నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులనుద్దేశించి మాట్లాడుతు ప్రస్తుతం పొలాలలో నిలిచి వున్న నీటిని కాలువల ద్వారా బయటకు తీసివేయాలని ఇది పత్తి కంది,మిరపసాగులో ఉన్న వారికి సూచన అని వరి నారు మడులలో నిలిచి వున్న నీటిని పూర్తిగా తీసివేయాలని,గత 5రోజులు నారుమళ్లు ఆరబెట్టవలనని వర్షం వచ్చు సూచన ఉన్నప్పుడు వరి నారుమడులలో నీరు నిలువ ఉంచాలని మడిని చెదరగొట్టకుండా ఉండేందుకు ఇది ఉపయోగకరమని తెలిపారు.

## నేటి నుండి 8రోజులు పొదలకూరులో మంత్రి కాకాణి

**పొదలకూరు నవంబర్ 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పొదలకూరు పట్టణంలో మంగళవారం సాయింత్రం నుండి గడగడపకు మనప్రబుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి అధికార వర్గాలు వెల్లడించాయి.సుమారు 8 రోజుల పాటు నిరవధికంగా మంత్రి కాకాణి గడగడపకు కార్యక్రమానికి హాజరౌతారని కార్యకర్తలు అభిమానులు పాల్గోనాలని పిలుపినిచ్చారు.

## విద్యార్థులకు బోజన ప్లేట్లు పంపిణీ చేసిన మేకపాటి



**ఉదయగిరి నవంబర్ 14 ప్రభాతవార్త** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో సోమవారం జి చెరువుపల్లి పంచాయితీ పరిధిలోని పాఠశాల విద్యార్దులకు బోజన ప్లేట్లు పంపీణి చేశారు.భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రు జన్మదినాన్ని ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. బాలబాలికలు ప్రతి ఒక్కరు విధిగా బడికివెళ్లి చదువుకోవాలని కోరారు. చదువుకునే పిల్లల చేత పనులు చేయిస్తే చట్టరిత్యా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరు శ్రద్దగా చదువుకొని భవిష్యత్తులో మంచిస్దానాలలో ఉండాలని ఆకాంక్షించారు.బడిమానేసిన పిల్లలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కారణమేమిటో తెలుసుకొని చక్కదిద్దే ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి, ఉదయగిరి మండల కన్వీనర్ అక్కి బాస్కర్‌రెడ్డి,వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, జి చెరువుపల్లి పంచాయితీ నాయకులు తదతరులు పాల్గోన్నారు.

## సింహాద్రిరావుకు ఉత్తమ సేవా పురస్కారం



**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సింహాద్రిరావుకు ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ మహేంద్రరెడ్డి ఉత్తమ అవార్డుని అందజేశారు. సింహాద్రిరావు ఆదరణ కేంద్రం ద్వారా బాలబాలికలకు, నిరాశ్రయులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుని బహుకరించారు.

## అధికారులతో ప్రత్యేకాధికారి సమావేశం



**అల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త** అధిక వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా సోమవారం అల్లూరు మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్పెషలాఫీసర్ మృదుల, ఎంపిడివో శ్రీదేవిల ఆధ్వ ర్యంలో అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్పెష లా ఫీసర్ మృదుల మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా తాగునీరు, పారిశుధ్యం, తుఫాన్ షెల్టర్స్‌కు సంబంధించి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. వాలంటీర్లు, ఆశా వర్కర్లతో ప్రజలకు అవగాహన కల్పించి అధిక వర్షాల వల్ల నీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపారు. మంచినీటి టాంక్‌లు శుభ్రపర్చి క్లోరినేషన్ చేయాలన్నారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని ఎంఇవోకి సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎమర్జన్సీ కంట్రోల్ రూమ్ 108కు సమాచారం అందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. విషజ్వరాల బారిన పడకుండా చూడాలని పిహెచ్‌సి వైద్యులకు సూచించి మందులు అందుబాటులో వుంచాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, ఎంపిపిదర్శిగుంట శశిరేఖ, మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన వల్ల ఒరిగిందేమి లేదు

**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త** ప్రధానమంత్రి విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని సిపియం మండల కార్యదర్శి కె.చినవెంకయ్య విమర్శించారు. మండల సిపియం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చల్లా నరహరితో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి కానీ విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ విషయంపై కానీ రాష్ట్రంలో జరుగుతున్న ఆందోళనకు ఆయన పెదవి విప్పకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు పవన్‌కళ్యాణ్ కూడా ప్రధానిని కలిసినప్పుడు ఈ విషయాలను ఆయన దృష్టికి తేవకపోవడం బాధాకరమన్నారు.

## టిడ్కో ఇళ్ళను పరిశీలించిన జనసేన నేతలు

**ఆత్మకూరు,నవంబర్14,ప్రభాతవార్త:** జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న మోసం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణ సమీపంలోని జగనన్న కాలనీలను , మున్సిపాల్టీ పరిధిలోని జాలయ్యనగరం సమీపంలోని, టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. జగనన్న కాలనీలో 1936 ఇళ్ళకు గాను, కేవలం 134మాత్రమే పూర్తయ్యాయని, టిడ్కో గృహాలు పూర్తయి 3సంవత్సరాల కాలం గడిచినా నేటికీ పూర్తిగా గృహాలను లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని , తాగునీటి సౌకర్యం , వీధిలైట్లు వంటి కనీస వసతులను కల్పించాలని జనసేన పార్టీ తపరుపన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ, చంద్ర, నాగరాజు, తిరుమల, భాను, పవన్, అనిల్, మదన్, హజరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**చేజర్ల,నవంబర్14,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని పాఠశాలల్లోను బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఆటలపోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలు పరిశీలన



**అల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని చవటపాళెం వద్ద జగనన్న కాలనీలను సోమవారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేదని తెలిపారు. ఇక్కడ ఇళ్ల పునాదుల వరకే పరిమితమయ్యాయని ఈ కాలనీలో ఇల్లు పూర్తి చేసే దానికి ఈ ప్రభుత్వ హయాం సరిపోతుందన్నారు. ఇళ్ల నిర్మాణాలలో జగనన్న ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. జగనన్న ఇళ్లు...పేదలందరికి కన్నీళ్లు....జనసేన సామాజిక పరిశీలనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి త్వరితగతిన పేదలకు ఇళ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షుడు కారుమంచి కార్తీక్‌శర్మ, చేవూరు సుబ్రమణ్యం, నాగేంద్ర, దువ్వూరు రూపేంద్రరెడ్డి, కేశవాచారి, అజయ్, మధు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని మోటచింతలపాళెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దూరు రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చాచానెహ్రూ భారతదేశానికి చేసిన సేవలను, విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.రమణమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరు మండలం కిస్తీపురం పంచాయతీలోని ప్రధానో పాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని, ప్రచార కార్యదర్శి శాంత కుమారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చింతలపాళెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాడునేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దినందుకు కృతజ్ఞతగా ఈ చిరు సత్కారమన్నారు. పాఠశాలలకు మంజూరైన నిధులతో వెంటనే పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించి ఆహ్లాదకరంగా పాఠశాలలు రూపుదిద్దుకున్నాయన్నారు. పాఠశాలలు ఆహ్లాదకరంగా ఉండడంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవుతూ విద్యనభ్యసిస్తున్నా రన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, ఎంఇఒ మాలకొండరావ్ కిస్తీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య ,ఆరవీటిపల్లి ప్రధానోపాధ్యాయుడు జి.వి.ప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరులోని పాపిరెడ్డినగర్‌లో వేంచేసియున్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఉభయకర్తలు సోమిశెట్టి శేషారావ్-అరుణ దంపతులు అయ్యప్పఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పమాలధారణ చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అయ్యప్ప ,గోవింద స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫాంట్‌జీసెస్ పాఠశాలలో బాలల దినోత్సవం



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరులోని ఇన్‌ఫాంట్‌జీసెస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత స్వవ వేడుకలను నిర్వహించారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధరకాల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాబడి వంట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఐజాక్ మాట్లాడుతూ చాచానెహ్రూ కు విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. విద్యా ర్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు విచ్చేసి విద్యలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాశిలమాణి వైద్యశాలలో బాలల దినోత్సవం

**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరులోని మాశిలామణి వైద్యశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ మాశిలామణి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతప్రధానిగా సుదీర్ఘ కాలం పాలననందించిన నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఆయనకు బాలలన్నా, గులాబీపూలన్నా ఎంతో ఇష్టమని అందుకే ఆయన ఎక్కడకు వెళ్ళినా బాలలను దగ్గరకు తీసుకొని కొనుకలందిస్తారన్నారు . అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చిత్తలూరు లో గడపగడపకు మన ప్రభుత్వం

**చేజర్ల,నవంబర్14,ప్రభాతవార్త:** చేజర్ల మండలం చిత్తలూరులో మంగళ, బుధవారాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని చిత్తలూరు మాజీ సర్పంచ్ మోదేపల్లి పెంచలనాయుడు పేర్కొన్నారు. ఇటీవలే ఈకార్యక్రమంపై గ్రామసభను అధికారులతో కలసి నిర్వహించారు. అయితే మంగళ,బుధవారాల్లో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపటి విక్రమ్‌రెడ్డి గ్రామంలో ఇల్లిల్లు తిరిగి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

## బాధిత దళిత బాలిక కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** నెల్లూరులోని ఓవెల్ 14 స్కూల్‌లో ఇటీవల జరి గిన దళిత బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన ఆ స్కూల్ పిఆర్‌వోపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే స్కూలు యాజమాన్యంపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి స్కూల్ గుర్తింపును శాశ్వ తంగా రద్దు చేయాలని మన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు డి మాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామిని స్థానిక రోడ్డు భవ నాల శాఖ అతిథి గృహంలో మన ఎమ్మార్పీయస్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ దళిత బాలికకు ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బాలిక కుటుంబానికి రూ.25 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని, జిల్లా ఎస్పీని కలిసి బాధిత బాలిక కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయమని కోరుతామన్నారు. చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడే వారి పట్ల పోలీసులు కఠినంగా శిక్ష పడేలా కేసులు నమోదు చేయాలని, త్వరితగతిన నిందితులకు శిక్ష పడేలా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేవలం అరెస్టులు రిమాండ్ ఆతరువాత బెయిల్ విడుదల కావడం లాంటి కార్యక్రమాలతో కాలయా పన చేయకుండా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎవరైనా సరే భయపడే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాలిక కుటుంబానికి న్యాయం జరగకపోతే దళిత సంఘాల అన్నిం టిని కూడగట్టి న్యాయం జరిగే వరకూ ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. బద్దెపూడి వెంకటరావు, వన్నెం కుమార్, పైడిపాటి వెంకటేశ్వర్లు, పల్లాల వెంకటేష్, కిరణ్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ యువకేంద్ర ఆవిర్భావ దినోత్సవం



**నెల్లూరు అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త:** నెహ్రూ యువకేంద్ర నెల్లూరు వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. నెహ్రూ యువ కేంద్రాన్ని 1972లో ఏర్పాటు చేశారు. దేశంలో ప్రస్తుతం 623 జిల్లాలలో నెహ్రూ యువకేంద్రం కార్యక్రమాలను నిర్వహిస్తోంది. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం నెహ్రూ యువ కేంద్రం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ సీఈవో చిరంజీవి, సెట్నాల్ సీఈవో పుల్లయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్‌శంకర్, ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ జయప్రకాష్, నోడల్ ఎన్జీవో సహదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా మధుమేహ వ్యాధి దినోత్సవం



**నెల్లూరురూరల్, నవంబరు14 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని నారాయణ వైద్య కళాశాలలో సోమవారం ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ సునంద ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును డాక్టర్ బిసిరాయ్ లెక్చరర్స్ గ్యాలరీలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో 50ఏళ్ళ పైబడిన మగవారికి మాత్రమే వ్యాధి వచ్చేదని, ప్రస్తుతం స్త్రీలకు అధికంగా వ్యాధి వస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మహిళలు వ్యాది పట్ల అవగాహనతో మెలగాలన్నారు. ఇంటి పనులతో పాటూ, ఉద్యోగం తదితర పని వత్తిడి కారణంగా వ్యాధి వస్తోందన్నారు. ఆహార నియమావళితో పాటూ ఎటువంటి ఆహారం తీసుకోవాలి, మరెటువంటి వ్యాయామం చేయాలన్న అంశంపై అవగాహన కావాలన్నారు. కోవిడ్‌లో స్టిరాయిడ్స్ ఎక్కువగా వాడినందువల్ల పిల్లలూ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తరువాత స్వంత నిర్ణయాలు కాకుండా సంబంధిత వైద్యులను సంప్రదించి, సూచనలు పాటించడం ద్వారా వ్యాదిని అదుపులో ఉంచుకోవచ్చన్నారు. వ్యాదిగ్రస్తులు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు నిర్వహిం చుకో వాలన్నారు. డైటీషియన్ల పర్యవేక్షణలో ఆహారాన్ని తీసుకోవడంతో పా టూ 30నిమిషాల నడక తప్పనిసరి అన్నారు. వ్యాధి లక్షణాలు,నియంత్రణ, ఆహారనియమాలను వివరించారు.మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాదరెడ్డి,ఎజియంభాస్కర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## మానవాళికి మేలు చేసే మత ప్రార్ధనలు



**నెల్లూరురూరల్, నవంబరు14 ప్రభాతవార్త** మత ప్రార్ధనలు మానవాళికి మేలు చేస్తాయని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆయా ప్రార్ధనలకు తన పూర్తి సంఘీభావం ఉంటుందని ప్రకటించారు. సోమవారం నగరంలోని అరబిక్ కళాశాల్లో ఈనెల 16, 17తేదీల్లో జరుగనున్న ఇజ్దీమా ఏర్పాట్లను మత పెద్దలతో కలసిపరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాలు కొనసాగితే ప్రార్ధనలు కస్తూరిదేవి కళ్యాణ మండపంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా నలు మూలల నుండి విచ్చేశే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చారు.

**అభివృద్ధి సాధనే లక్ష్యం:** అభివృద్ధి, సంక్షేమం సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం 34వ డివిజన్ జెవిఆర్ కాలనిలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బందితో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. మైనారిటినాయకులు ఖాదర్‌భాషా తన అనుచరులతో ఎమ్మెల్యేకోటంరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. స్థానిక సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకుసాగారు. అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధి సర్వేపై వాలంటీర్లకు అవగాహన



**ఉదయగిరి నవంబర్ 14 ప్రభాతవార్త** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మండలాన్ని ఒక యూనిట్‌గా మార్చి జరిపే సర్వేలో భాగంగా సోమవారం వాలీంటరీలకు ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ అవగాహన కల్పించారు. ఉదయగిరిలోని బిట్-1 సచివాలయాన్ని సందర్శించి విఎస్‌బిజి గోల్స్ సర్వేను నిర్వహించే విధానం పట్ల వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతు మండలంలోని అన్ని సచివాలయాలలో ఆధార్ సేవలు ఏపి సేవా సర్వేస్ సేవలు పెంచాలని సిఆర్‌యాప్ అందరు అప్‌డేట్ చేసుకొని సర్వేలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పంచాయితీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇస్తారంగా వర్షాలు కురుస్తున్నందువల్ల ఏదైనా నష్టాలు వాటిల్లితే వెంటనే తహసిల్దారు కార్యా లయానికిగాని,ఎంపిడిఒ కార్యాలయానికి గాని సమాచారం అందించాల్సిందిగా కోరారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి పంచాయితీ కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## 20 న లైయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో చదరంగం పోటీలు



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త:** ఈనెల 20 వతేదిన లైయన్స్‌క్లబ్ బుచ్చిరెడ్డిపాళెం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు చెస్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో ఇన్విటేషన్ ఓపెన్ చదరంగం పోటీల బో్రచర్‌ను సోమవారం లైయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తెల్లనాకుల వెంకటేశ్వర్లు, డాక్టర్ జావిద్, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మాల్యాద్రి, ప్రదీప్ ఆవిష్కరించారు. ఈపోటీలు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గోన్న క్రీడాకారుడుకి 13 వేల 5 వందలు నగదు బహుమతి, 35 ట్రోపిలను మరియు మెడల్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈపోటీలలో పాల్గోనేందుకు ప్రతి ఒక్క చదరంగం క్రీడాకారుడు అర్హుడేనని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 7032159101 నెంబర్‌ను స ం ప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు చదరంగ సమాఖ్య కార్యదర్శి పి. మస్తాన్‌బాబు, మాట్లాడుతు లైయన్స్‌క్లబ్ వారి ఆద్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అలాగే సీనియర్ నేషనల్ ఆర్బిటర్లుగా అర్హత సాధించిన నెల్లూరు జిల్లాకు చెందిన ఎం సుబ్రహ్మణ్యం, సూరం వంశీకృష్ణా, కాకుమూడి స్వాతి, శివ, వంశీకృష్ణ మరియు కిషోర్ విన్నకోటిలను ప్రత్యేకంగా అభినందించారు.

## అధిక వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి



**కావలి రూరల్, నవంబరు 14 ప్రభాతవార్త:** ఈశాన్య రుతుపవనాల వల్ల గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని కావలి ఎడిఎ కె.కన్నయ్య తెలిపారు. భారీ వర్షాల వల్ల కారణంగా కావలి మండలంలోని పలు పంట పొలాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడారు. కావలి నియోజకవర్గ పరిధిలో దాదాపు సగటున ఈ నెలలో ఇప్పటి వరకు 405 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. నవంబరు నెల సాధారణ వర్షపాతం 316 మిల్లీమీటర్లు కాగా ఈ సంవత్సరం 78 శాతం అధిక వర్షపాతం నమోదైందని తెలిపారు. దాదాపు 300 హెక్టార్లలో వరినారు మునకకు గురైందన్నారు. ఆరు హెక్టార్లలో మినుము పంట నీట మునిగిందన్నారు. రైతు సోదరులు వెంటనే పిల్ల కాలువలు ద్వారా నిలిచిన నీటిని తీసివేయాలన్నారు. నీరు తీసిన తర్వాత కెఎన్‌వో3 పోటాషియం నైట్రేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఇప్పుడు నారుమళ్ల పోసుకోవడానికి సిద్దపడుతున్న రైతులు బిపిటి 5204 వరి రకాన్ని వేసుకోరాదని తెలిపారు. ఇప్పుడు పోసుకుంటే అగ్గితెగులు సోకే ప్రమాదం ఎక్కువగా వుంటుందన్నారు. కావున రైతులు ఎన్‌ఎల్‌ఆర్ 34449, ఎన్‌ఎల్‌ఆర్ 23354, ఆర్‌ఎన్‌ఆర్ 15048 వంటి వరి రకాలు మాత్రమే ఎంపిక చేసుకోవాలన్నారు. విత్తన శుద్ధి తప్పనిసరి సరిగా పాటించి నారుమడులు పోసుకోవాలన్నారు. విత్తనశుద్ధికి బావిస్టింగ్ మూడు గ్రాములు లేదా సూటీమోనాగ్ 5 గ్రాములు ఒక కేజి విత్తనానికి వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాధికారిణి పాల్గొన్నారు.

## భాగ్యరాజ్ మృతికి పోలంరెడ్డి నివాళులు



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో గుండెపోటుతో మృతి చెందిన విలేఖర్ భాగ్యరాజ్ కుటుంబాన్ని కోవూరు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. బాగ్యరాజ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 25 వేల రూపాయాలు నగదు అందజేశారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు నెల్లూరు ప్రభాకర్ ె డ్డి, ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, తాళ్ల నరసింహస్వామి, బండ్ల కొండయ్య, దుగ్గిశెట్టి హరినాద్, వల్లూరు శ్రీనివాసులు తదితరులున్నారు.

### పాతబిట్రగుంట ఉన్నత పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ అధికారులు

**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త:** బోగోలు మండలం పాతబిట్రగుంట వంటేరు చినబాబుల్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షణ సిబ్బంది సందర్శించారు. పాఠశాలలో నాణ్యమైన విధులను నిర్వహించే వివిధ శాఖలకు ఇచ్చే పియం అవార్డు కొరకు ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ని పరిశీలించారు. పిల్లల్లో నైపుణ్యాలు, వారి చేసిన త్రిడి ప్రింటింగ్‌ని ఈ బృందం పరిశీలించి వీడియో ద్వారా చిత్రీకరించినట్లు ఎంఇవో జయంతిబాబు తెలిపారు.

## పుస్తకాలు చదవడం ఆరోగ్యానికి ఎంతో మేలు



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో సోమవారం సాయింత్రం జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన క్యార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకోదండరామస్వామి దేవస్థానం ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, అవార్డు గ్రహీత గండికోట సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతు పాఠశాలలో గ్రంధాలయాలు విద్యార్డులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయడం అభిందనీయమని అన్నారు. పిల్లలు సెల్‌పోన్‌కే పరిమితమౌతున్నారని దాని వల్ల రాబోయే రోజులలో వారు అనేక రుగ్మతలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. పుస్తకాలు చదవడం వ్రాయడం వల్ల ఎంతో ఉపయోగం ఉందని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా మా పాఠశాలలో ఉన్న 13 వందల పుస్తకాలను విద్యార్డుల కోసం, ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శనివారం వరకు ఈ పుస్తక ప్రదర్శన వచ్చి తిలకంచి వచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా మచిలిపట్నం వారి శ్రీవాణి ప్రస్తుత తరపున ఆజాదిక అమృత మహోత్సవాలలో భాగంగా 75 మంది స్వాతంత్ర సమరయోధుల జీవితాలను ఒక పుస్తక రూపంలో తెచ్చారని దానిని ఈ సందర్భంగా అతిధులు ఆవిష్కరించారని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్డులు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ కార్యాలయంలో గ్రంధాలయ వారోత్స వాలను ఎంఇఒ దిలీప్‌కుమార్ సోమ వారం ప్రారంబించారు. ఈ సంద ర్భంగా ఆయన నెహ్రు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు నెహ్రు దార్శినిఖత, విదేశంగ విధానం భారతదే శాన్ని విభిన్నంగా నిలిపిందన్నారు. నెహ్రు చూపిన బాటలో నేటి తరం పయనించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలబాలికల కోసం ప్రత్యేకంగా ఎన్నోపథకాలు ప్రవేశపెట్టి వారి ఉన్నతకి కృషి చేస్తున్నారని వివరించారు. బాలల దినోత్స వం సందర ్ంగా విద్యార్డులకు నెహ్రు జీవిత చరిత్రను వివరించారు. శనివారం వరకు నిర్వహించే గ్రంధాలయ వారోత్స వాలలో ప్రతి పాఠశాలలో పుస్తక ప్రదర్శన, వ్యాసచరన, చి త్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎస్. హజరత్‌బాబు, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, విద్యార్డులు పాల్గోన్నారు.

## భాగ్యరాజ్ మృతికి సంతాపం తెలిపిన చైర్‌పర్సన్ దంపతులు



**బుచి ్చ నవంబర్ 14 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలో ప్రజాశక్తి విలేఖర్ భాగ్యరాజ్ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకొని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మోర్ల మురళీ దంపతులు బాగ్యరాజ్ పార్దివదేహాన్ని సందర్శించి తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. వారికి ఆర్థికస హాయం చేశారు. అలాగే జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కూడా బాగ్యరాజ్ పార్దివదేహాన్ని సందర్శించి తన నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో పక్కా గృహాలు కట్టిస్తాం !



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త:** రానున్న తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేదలందరికి పక్కా గృహాలు కట్టిస్తామని, ప్రజలు అధైర్యపడవద్దని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీళ్లలో వున్న ప్రజల్ని సోమవారం ఆయన టిడిపి నేతలతో పరామర్శించారు. నీటిలోని ఇళ్లను సందర్శించారు. వైకుంఠపురం, అన్నపుగుంట సమీపంలోని ఇళ్లలో నీరు చేరడంతో ప్రజలు పడుతున్న అవస్థల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని 60 కుటుంబాల వారిని పరామర్శించారు. శాశ్విత పరిష్కారం కల్పించాలని ప్రజలు మాలేపాటిని కోరారు. ప్రజల సమక్షంలో మున్సిపల్ కమిషనర్, రైల్వే అధికారులతో మాట్లాడారు. రైల్వే 3వ లైన్ ఏర్పాటు ముందు వున్న పాత కాలువను పునరుద్దరించి వరద నీటికి పారుదల కల్పించాలని కోరారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఇరువైపుల డ్రైన్ వ్యవస్థను పునరుద్దరించాలన్నారు. అనంతరం శివరామసుబ్బయ్య గిరిజన కాలనీలో ముంపుకు గురైన గిరిజనులను మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న తమ ప్రభుత్వంలో పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మీ అందరికి అండగా వుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీనివాసులు, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, పట్టణ బిసి సెల్ కార్యదర్శి ఏటూరి శివ, నాయకులు దామా మాల్యాద్రి, బెజవాడ రవీంద్ర, పల్లపు మోహన్, లక్ష్మీనారాయణ, భాస్కర్‌నాయుడు, రవీంద్ర, ఉప్పాల మాలకొండయ్య, గండికోట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పొంగిన నేరెళ్ళవాగు...స్తంబించిన రాకపోకలు



**జలదంకి, నవంబర్14, ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావంతో గతనాలుగురోజులనుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్నాయి. ఈక్రమంలో మండలంలోని చామదల నేరెళ్ళవాగు ఉగ్రరూపందాల్చింది. పరవళ్ళుతొక్కుతూ రోడ్‌పై ప్రవహించడంతో ఆమార్గంలో రాకపోకలు పూర్తిగా స్తంబించిపోయాయి. బస్సులు నిలిచిపోయాయి. ఇక ద్విచక్ర వాహనాలతోపాటు, ఆటోలుకూడా ఆటువైపు పోవాలంటేనే వామ్మో అంటున్నారు. దీంతో కమ్మవారిపాళెం, చామదల గ్రామలకు జలదంకి మండల పల్లెలకు సంబందాలు కట్‌అయ్యాయి. ఆరెండు గ్రామాల ప్రయాణీకులు పనులకై బిట్రగుంట మీదుగా కావలి, జలదంకికి పోవలసిన దుస్తుతి ఏర్పడింది. వ్యయప్రయాసలకోర్చి మండల కేంద్రానికి రావలసివస్తుందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రతి ఏడాది వర్షాల సమయంలో తమకు ఈతిప్పలు తప్పడంలేదని సమస్యకు పరిష్కారం చూపేలా వాగుపై బ్రిడ్జినార్మాణం చేపడితే కష్టాలు తీరుతాయని అటు నాయకులకు ఇటు అధికారులకు ఎన్నో మార్లు విన్నవించినా అది ఎండమావిగానే మిగిలిందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. వాగు వుధృతి ఎప్పటికి తగ్గుతుందో ఎమో అప్పటివరకు కళ్ళలో వత్తులు పెట్టుకొని నిరీక్షించాలని ప్రయాణీకులు బావురమంటున్నారు. ఇప్పటికైనా మామొర ఆలకించి వాగుపై బ్రిడ్జిఏర్పాటుకు చర్యలు తీసుకొని కడగండ్లు తీర్చాలని ఆరెండు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు

**జలదంకి, నవంబర్14, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీకమాస మహోత్సవాలలో భాగంగా మూడవ సోమవారం రోజున మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. జలదంకి జానకీ రామలిం ే గశ్వరస్వామి, బ్రాహ్మణక్రాక, హనుమకొండపాళెం శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులు పవిత్ర కార్తీక స్నానం చేసి వేకువజామునుంచే స్వామివార్లను దర్శించుకున్నారు. కీర్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఆలయాల అర్చకులు రుద్రాభిషేకాలు పంచామృతాలు భక్తి శ్రద్దలతో చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్బంగా ఆయా అలయాలు విద్యుదీపకాంతులతో శోభిల్లుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## 11 కేవీ జంపర్ కట్ - యుద్దప్రాతిపదికన మరమ్మతులు



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** కోవూరులోని 33/11 కేవీ జంపర్ సోమవారం పూర్తిగా మరమ్మతులకు గురైంది. దీంతో మండలంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు సంటనా స్థలానికి చేరుకుని సిబ్బందితో యుద్దప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. అనంతరం విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా అందజేయడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## రాహుకేతుల్లా బాబు - పవన్: మంత్రి కాకాణి విమర్శ



**నెల్లూరురూరల్, నవంబరు14 ప్రభాతవార్త:** ప్రతిపక్ష నేతలు చంద్రబాబునాయుడు, పవన్‌కాళ్యాణ్‌లు రాష్ట్రానికి రాహుకేతువుల్లా తయారయ్యారని వ్యవసాయ, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని వైయస్సార్‌సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైయస్సార్‌సిపి రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా వివరించారు. ఉచిత పంటల భీమా అమలులో ఎపిప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నూరు శాతం ప్రీమియం భరిస్తోన్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగగన్మోహన్‌రెడ్డి వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజనకు టెండర్లు పిలిచామన్నారు. రైతుల వద్ద ఒక్క రూపాయి వసూలు చేయకుండా ఎపి ప్రభుత్వం భీమాను అమలు చేస్తోందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం రైతులకు ఎగనామం పెట్టిన రూ,716కోట్లు తమ ప్రభుత్వం రెడు విడతల్లో రైతులకు చెల్లించిందని వివరించారు. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.

## కాల్ సెంటర్ ఏర్పాటు

**నెల్లూరు అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త:** భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కాల్‌సెంటర్ ఏర్పాటు చేశారు. 94926 91428, 91546 36795, 94940 70212 కాల్‌సెంటర్ ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉన్నాయి. లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల ప్రజలు కాల్ సెంటర్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సహాయక చర్యలు

## కొండాపురంలో జాతీయగ్రంధాలయ వారోత్సవాలు

**కొండాపురం, నవంబర్14, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కొండాపురంలోవున్న గ్రందాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రందాలయ వారోత్స వాలను స్తానిక సర్పంచ్ బద్దిపూడి. మాచర్ల ప్రారంభించారు. అనంతరం గ్రందాలయాదికారి జ్యోతి. కొండయ్య, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాద్యాయులు చల్లా. చంద్రశేఖరరెడ్డితో కలసి గ్రందాలయ వారోత్స వాల గోడపత్రికలు ఆవిష్కరించారు. తొలుత జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ నవంబర్14నుంచి 20వరకు ఈవారోత్స వాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బాల, బాలికలకు వ్యాసరసన, వృకృత్య, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. పుస్తక ప్రదర్శన, డిజిటల్ గ్రందాలయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆనందరావు, పాఠకులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌లైన్‌ను సరిచేయండి



**వరికుంటపాడు, నవంబర్14, ప్రభాతవార్త:** చిన్నపాటి వర్షం వచ్చినా, గాలులు వీచిన తమ కాలనీకి కరంటు వుండడంలేదని మండలంలోని మహ్మదాపురం పంచాయ తీలోని గొల్లపల్లి ఎస్.టి సంగం వాసులు అభ్యరి ్దస్తున్నారు. ఈకాలనీలో మొత్తం ఎస్.టిలు నివసిస్తుండగా గత ముప్పై ఏళ్ళక్రితం విరువూరు ఫీడర్‌నుంచి కొండాయపాళెం గ్రామానికి విద్యుత్‌లైన్ వేయడం జరిగిందని ప్రస్తుతం ఆలైన్‌లో కరంటు స్తంబాలు విరిగిపోయి వుండడం ఎక్కడపడితే అక్కడవైర్లు తెగిపోతు న్నాయని వైర్లు తెగిపడినపుడల్లా పశువులు విద్యుత్‌షాక్‌కు గురై చనిపోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అంటున్నారు. ఇదే విషయంపై అనేకమార్లు విద్యుత్ ఎ.ఇకి, ఇతర అధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. దూరప్రాంతమూన కొండాయపాళెం నుండి కాకుండా ఎర్రరెడ్డిపల్లి నుంచి తమకు కొత్తలైన్‌వేస్తే ఎలాంటి సమస్య వుండదని వారు విన్నవిస్తున్నారు. అధికారులు స్పందించి త్వరిత గతిన సమస్య పరిష్కరించాలని స్తానికులు కోరుచున్నారు.

## ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకుంటే మేదస్సు మరింత పదును పడుతుందని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే మహా ఇష్టమని అందుకు గానూ తన జన్మదినోత్స వాన్ని బాలల దినోత్స వంగా జరుపుకోవాలని ఆశించారన్నారు. అందుకు గానూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది బాలల దినోత్స వం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. త్వరలో ఈ లైబ్రరీకి సంబంధించి 40 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి తద్వారా సాంకేతిక అంశాలను వారి ముంగిటకు తెచ్చే అవకాశం ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఈ డిజిటల్ లైబ్రరీ సేవలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ లైబ్రరీ నిర్మాణానికి తమ తండ్రి పచ్చిపాల శంకర్‌రెడ్డి పేరు మీద 5 లక్షల రూపాయలను విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆయన పేరు మీద నూతన గ్రంథాలయాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, 10వ వార్డు పాఠశాల ప్రధానోపాధ్యాయిని రజిత, సీనియర్ పాఠకులు సత్యనారాయణ, చంద్రశేఖర్ స్వామిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయియశ్వంత్ రెడ్డి, జగదీష్ స్వామి, బాషా, తదితరులు ఉన్నారు.

## ఇరిగేషన్ కాలువలకు పూడిక తీయించాలి



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా పూడిక తీతకు నోచుకోని కాలువలకు పూడిక తీయించేలా అధికారులు ప్రత్యే చొరవ తీసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్. హరిప్రసాద్‌రెడి సోమవారం ఎంపీడీవో శ్రీహరికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలు పూర్తిగా పలు ప్రా ంతాల్లో గుర్రపుడెక్కలతో నిండిపోయాయని, నీరు పారక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ఇంద ఇటువంటి కాలువలు గుర్తించి పూడిక తీసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి కాలువలు గుర్తించి ఈ పథకం కింద వాటిని పూడిక తీసేలా తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ యార్. మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



**నెల్లూరు టౌన్, నవంబరు 14, ప్రభాతవార్త:** భవిష్యత్తు తరాల కోసం గొప్ప భారతావనని చూడాల్సి న అవసరం ఎంతో ఉందని కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఎస్‌ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరులోని శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి స్మారక భవనం (టౌన్‌హాలు) నందు మాజీ భారత ప్రధాని జవహర్ నెహ్రూ 134వ జయంతి, బాలల దినోత్స వం పురస్కరించుకుని విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రధానోత్స వం ఘనంగా జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్‌ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎస్. రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, సహజ జ్ఞానం పెంపొందించుటకు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతా సుధాకర్‌రెడ్డి, కె.మురళీ మోహన్‌రాజు, ఎస్.వి.రమేష్‌బాబు, ముదిగొండ శ్రీనివాసులు, షేక్ రియాజ్ బాషా, తమ్మినేని పాండు, వై.చంద్రశేఖర్‌రెడ్డి, పి.వి.రెడ్డి, రాచపాళెం రఘు, కృష్ణారెడ్డి, డాక్టర్ పి.పెంచలరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**నెల్లూరు అర్బన్, నవంబరు 14, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలు, తుఫాను పరిస్థితుల దృష్ట్యా తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, వరదల వలన ముంపు గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మీ సోమవారం అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతాలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో కురుస్తున్న అధిక వర్షాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి వనరుల కాలుష్యము, దోమలు, పారిశుధ్యం వలన అంటువ్యాధులు ప్రబలకుండా తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాల్సిందిగా జిల్లాలోని అందరు సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మరో వారంపాటు వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగవద్దని, ఇళ్లలోనే ఉండాలని, అవసరానికి సరిపడా నిత్యవసర సరుకులు సమకూర్చుకోవాలని టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ గ్రామాల్లో పరిస్థితులను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు ఫోన్‌లో సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా నదీ తీరాన, సముద్ర తీర గ్రామాల్లో ఎక్కువ అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను రక్షిత కేంద్రాలను అవసరమైన చోట ప్రజలను తరలించేందుకు అవసరమైన పక్కా భవనాలకు తరలించాలన్నారు. తుఫాను సమయంలో ప్రజలతో పాటు పశువులు, గొర్రెలను రక్షణ చేపట్టాలన్నారు.

## 57 వ రోజు గడగడపకు మన ప్రభుత్వం



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల పంచాయితీ పరిధిలోని నెహ్రునగర్ కాలనీ,లక్ష్మీపురం కాలనీ ప్రాంతాల్లో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించిన గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో 57 వ రోజుకు చేరుకుందని ఆయన తెలిపారు.సంక్షేమం,అభివృదిద రెండు కళ్ళుగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామి చేస్తున్న ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు.జగనన్న లేవుట్‌లలో అవినీతి జరిగిందని జనసేన నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో 31 లక్షల మందికి ఎవ్వరు ఇవ్వని విధంగా ఇండ్ల స్ధలాలు ఇచ్చి వారికి ఇండ్ల నిర్మాణాలు కూడా చేయిస్తుంటే చంద్రబాబునాయుడు,పవన్‌కళ్యాణ్ కావాలని విమర్శలు చేస్తున్నారని వారి వేషాలు ఎవ్వరు నమ్మే స్దితిలో లేరిని అన్నారు. అనంతరం ఆయన రేబాల పంచాయితీలో అరుంధతివాడలో తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఎన్ఎస్ఆర్ ట్రస్టు తరపున 40 వేల రూపాయాలు ఫికెడ్ బాండ్లు అందజేశారు. దర్శిగుంట చెంచు చైతన్యకు 20 వేలు,నావిష్కకు 20 వేలు మొత్తం 40 వేల రూపాయాలు ఇద్దరు పిల్లలు 18 సంవత్సరం వచ్చే వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను పిల్లల తల్లి చేతికి అందించారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులరెడ్డి, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,తహసిల్దారు ప్రమీలా,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, విఆపిఆర్‌డి పెంచలశ్యామ్ ,సెక్రటరీ శ్యామ్, సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్, షేక్ షకిలా బేగం ,,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,మోర్ల మురళీ,రేబాల నాయకులు గ్రామ సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ,మస్తానయ్య, నాగసుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,దయాకర్‌రెడ్డి,జైరామిరెడ్డి,నరసింహారెడ్డి, పలువురు వైసిపినాయకులు అధికారులు పాల్గోన్నారు.

## నెహ్రూ జయంతికి వారం రోజుల పాటు బాలల వారోత్సవాలు



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** మన దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారం రోజుల పాటు బాలల వారోత్సవాల్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని కావలి ఆర్డీవో శీనా నాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం 'సమానత్వం-సమ్మిళితం బాలలందరికి అందిద్దాం' అన్న గోడపత్రికను ఆర్డీవో ఆవిష్కరించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నవంబరు 14వ తేది నుండి 20వ తేది వరకు బాలల వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమన్నారు. బడిఈడు పిల్లలందరూ పనులకు పోకుండా బడులకు వెళ్లాలన్నారు. ప్రోచైల్డ్ గ్రూప్, ఎన్‌డిసి ఆర్ఎస్ సంయుక్తంగా ముద్రించిన ఈ పోస్టర్లను స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాధవరెడ్డి, ఎఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సిఎసిఎల్, నెల్లూరు జిల్లా కన్వీనర్ మహ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, హ్యాపీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఘనీబాషా, గుడ్‌మెన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోమిశెట్టి బ్రహ్మయ్య, జాగో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జమీర్, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహా మేధావి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం



కావలి, నవంబరు 14 ప్రభాతవార్త దేశం గర్వించదగ్గ బహుముఖ ప్రజ్ఞాశాలి, మహామేధావి భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై జెండా చెట్టు సెంటర్‌లో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేపర్‌బాయ్‌గా జీవితాన్ని ప్రారంభించిన అబ్దుల్ కలాం ఉపాధ్యాయుడుగా, శాస్త్రవేత్తగా అంచలంచెలుగా ఎదిగి భారత రాష్ట్రపతిగా పదవికి వన్నెతెచ్చారన్నారు. అందరికి మార్గదర్శకులయ్యారన్నారు. కావలి పట్టణంలో అబ్దుల్ కలాం విగ్రహాన్ని తాను ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రగతిని ఇనుమడింపజేసిన ఘనత అబ్దుల్ కలాంకే దక్కిందన్నారు. శాస్త్రవేత్తగా ఆయన మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.చరిత్రలో నిలిచిపోయారన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విగ్రహ కమిటీ బాధ్యులు షేక్ అన్వర్,మిత్ర బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అబ్దుల్ కలాం లాంటి మహనీయుని విగ్రహ ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు అక్కరలేదని నిర్వాహకులకు తెలిపారు. జెండా చెట్టు సెంటర్‌కు ఎ.పి.జె.అబ్దుల్ కలాం జెండా చెట్టు సెంటర్‌గా నామకరణం చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే సుముఖత వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, డాక్టర్ హోలి మౌలాలి,మాజీ ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ప్రాసప్రవీణ అన్నదాత మణి, వైసిపి నేతలు కేతిరెడ్డి రామకోటారెడ్డి, జనిగర్ల మహేంద్రయాదవ్, ఈతముక్కల బాలమురళిరెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, సాగర్‌కుమార్‌రెడ్డి, షాహుల్ హమీద్, తిరివీధి ప్రసాద్, గంధం ప్రసాన్నాంజనేయులు, మండలి కృష్ణారావు, నాయబ్‌రసూల్, మొగల్ సలీంబేగ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్నీస్ సింగిల్స్ పోటీలలో శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థికి ప్రధమ స్థానం



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూనివర్శిటీ ఆధ్వర్యంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్ డిగ్రీ కళాశాలల టెన్నీస్ సింగిల్స్ పోటీలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్ధి దారా వినోద్‌కుమార్ ప్రధమ స్దానంలో నిలిచాడు. కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం వినోద్‌కుమార్‌ను యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకిరాం, ప్రిన్సిపాల్ పి.వి.రావులు మాట్లాడారు. తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అందువల్లే యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ బహుమతుల్ని తమ విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారన్నారు. ఈ నెల 19,20 తేదిలలో తమిళనాడులోని వెల్‌టెక్ యూనివర్శిటి స్థాయి టెన్నీస్ పోటీలలో వినోద్‌కుమార్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో రవికాంత్, ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన కుటుంబాలకు వైసీపీ ఆపన్న హస్తం



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్ సమీపంలో 30 సంచార జాతుల కుటుంబాలు ఖాళీ స్థలంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆ కుటుంబాల వారికి గాంధీ గిరిజన కాలనీలో ఇళ్ల పట్టాలు ఇచ్చి , ప్రస్తుతం అవి నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఈ తాత్కాలిక నివాసాల చుట్టూ నీరు చేరి పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాని న్ని స్థానిక వైసీపీ నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి తీసుకురాగా ఆయన స్పందిన నీట మునిగిన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో పునరావాస ప్రాంతంలో ఉన్న 30 కుటుంబాల వారికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆ కుటుంబాల వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ ఎంపీడీవో శ్రీహరి, జడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, జల.ఈవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ రవీంద్ర, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, నేతలు గోపి, నాగమ్మ, రిహానా, తులసి, ఆరిఫ్, బాలవీరయ్య, శ్రీనివాసులు ఉన్నారు.

## బెల్టు షాపుపై దాడి.. వ్యక్తి అరెస్టు.. 14 మద్యం సీసాలు స్వాధీనం




**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని అలగానిపాడు బస్టాండ్ ప్రాంగణంలో డి. ఆదెయ్య అనే వ్యక్తి 14 మద్యం సీసాలు కలిగి ఉండడంతో సోమవారం అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది ఎం. మస్తానయ్య, కె. శ్రీనివాసులు, వి. పౌలు, రాజా, తదితరులు ఉన్నారు.

**- సారా కేసులో నిందితుడు అరెస్టు** కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని అల్లూరు ప్రాంతంలో సారాయి కేసులో తప్పించుకుని తిరుగాడుతున్న కె. వంశీ అనే నిందితుడిని సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్సై బి. శ్రీధర్ తెలిపారు.

## వైభవంగా కార్తీక సోమవారం పూజలు



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే మూడవ కార్తీక సోమవారం సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, పాలక మండలి సభ్యులు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. దర్గయ్య, సంపూర్ణమ్మ, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ, సుబ్బారావు, మురళీస్వామి, భక్తులు ఉన్నారు.

## బాల్యం భగవంతుడు ఇచ్చిన వరం



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన వరమని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు .సోమవారం మండలంలోని చింతలపాళెం , కిస్తీపురం, ఆరవీటపల్లి గ్రామాల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థుల తో పాటు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు కూడా ఆయన ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భగవంతుడు ఇచ్చిన బాల్యం ఒక అమూల్యమైన వరమని , అభం,శుభం తెలియని పసిమనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పూలన్నారు. అందుకే చాచా నెహ్రూ విద్యార్థులతో కలసి వారిలో ఒకడిగా ఉండేవాడన్నారు. ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందమన్నారు. చాచా నెహ్రూకు గులాబీ పూలన్నా , బాలలన్నా ఎంతో ఇష్టమన్నారు . అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిడిఓ స్వరూపరాణి, ఎంఇఓ మాలకొండలరావ్ , చింతలపాళెం, కిస్తీపురం , ఆరవీటిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, పి.మాలకొండయ్య, జి.వి.ప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మావతి, జ్యోతి, స్కూల్ చైర్మెన్స్ నాగలక్ష్మి, బలరామయ్య, వైసిపి నాయకులు దాట్ల కృష్ణారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి తదితదరులు పాల్గొన్నారు

## ఇండ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి



**నెల్లూరు,నవంబరు14 ప్రభాతవార్త-విద్య** జగనన్న ఇండ్లలో భారీస్థాయిలో అవినీతి జరిగిందని, ఇండ్లనిర్మాణాలలో కూడా నాశిరకం ఉత్పత్తులను వినియోగిస్తున్నారని వీటిపై సమగ్రవిచారణ చేపట్టానలి డిమాండ్‌చేస్తూ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు తమ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇండ్లు-పేదలకు కనీళ్లు కార్యక్రమాన్ని గత మూడురోజులుగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించటం జరిగిందన్నారు. ఇందులోబాగంగా నగరంలోని భగన్‌సింగ్ కాలనీ, రూరల్‌లోని వావిలేటపాడు, కొవూరులోని గుమళ్లదిబ్బ, గూడూరు, సూళ్లూరుపేట, ఆత్మకూరు, నాయుడుపేట,ఉదయగిరి, వెంకటగిరి తదితరప్రాంతాల్లో ఇండ్లనిర్మాణ పరిస్దితిని ప్రత్యేక్ష్యంగా పరిశీలించటం జరిగిందన్నారు. ఎక్కడ చూసిన నాశిరకంగా నిర్మిస్తున్న ఇండ్లు దర్శనమిస్తున్నాయని, ఇండ్లనిర్మాణం కోసం ఎంపిక చేసిన స్ధలాలు పూర్తిగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయని, చిన్న వానకే అవి పూర్తిగా మునిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్యంలో 7శాతంకూడా ఇండ్లు పూర్తి కాలేదన్నారు. జనసేన నగర అద్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు జగనన్న ఇండ్ల నిర్మాణంలో పూర్తిస్ధాయిలో అవినీతి జరిగిందన్నారు. ఇండ్లనిర్మాణానికి సేకరించిన స్థనాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, వైకాపా నాయకులే కాంట్రాక్టర్లుగా మారి అవినీతిని ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. నాశిరకం పనుతలో జరిగిన ఇండ్లు పూర్తితే పేదలు అందులో ఉండే సమయంలో అనుకోని దుర్గటనలు జరిగితే భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వెంటనే ఈ అంశాలపై విచారణ చేపట్టానలి కోరారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్, నాయకులు జీవన్,విజయలక్ష్మి, అక్కిశెటి శ్రీధర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## సెమిష్టర్ ఫలితాల్లో కింగ్స్‌కళాశాల విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,నవంబరు13 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ప్రథమ,తృతీయ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్ధానిక ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లోని కింగ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాదించి సత్తాచాటారు. బికాం కంప్యూటర్స్ విభాగంలో జినాత్‌జైన్ 98శాతం మార్కులతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా బిసిఏ విభాగంలో జి.భానుకృష్ణ98శాతం మార్కులతో ప్రథమస్థానాన్ని కైవశం చేసుకున్నారు. బిఎస్సీ ఎమ్మెస్సీఎస్ విభాగంలో కె.మాధురి 99.5వాతం, కె.లక్ష్మి 99.25శాతం, ఈ వెంకటరత్తమ్మ 97.5శాతం, ఎస్‌కె నేహ97.5శాతం, ఈ.జ్యోతి 97.3శాతం మార్కులతో యూనివర్శిటీ స్థాయి ర్యాంకులు సాదించారు. ఎమ్మెస్సీఎస్ విభాగంలో జె.పూజ 98శాతం మార్కులు, ఎఫ్ఎస్‌టి నందు ఐ.లక్ష్మి 94శాతం మార్కులతో సత్తా చాటారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్దల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు పుష్పగుచ్చాలతో అబినందించారు. భవిష్యత్‌లో మరింత మంచి ర్యాంకులు సాదించి ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై వెంటనే పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడవు లోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. స్పందన వేదికలో 15 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి...** భారీ వర్షాలకు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భాల్లో యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా అందుకున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. స్పందన వేదికలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు,పవన్ కళ్యాణ్ విమర్శలపై మేకపాటి ఆగ్రహం



**ఉదయగిరి నవంబర్ 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో నెహ్రు జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు భారత తొలిప్రధాని అయిన నెహ్రు స్వతంత్రం అనంతరం దేశంలోని వింత పరిస్థితులన్నింటిని ఎదుర్కొని దిశానిర్దేశం చేస్తు పటిష్టమైన భారతదేశానికి పునాది వేశారని అన్నారు. క్యాంపు ఆఫీస్‌లో విలేఖర్ల సమావేశం నిర్వహించిన ఆయన చంద్రబాబు,పవన్‌కళ్యాణ్‌పై తీవ్రస్దాయి మండిపడ్డారు. రాజకీయం తెలియని పవన్‌కళ్యాణ్ ఏరోజు ఏమి మాట్లాడుతాడో తెలియక వింతవింత జబర్దస్ట్ స్క్రిప్ట్ చేస్తున్నారని ఎద్దేవ చేశారు.అభివృద్ధి చేయడం చేతగాని చంద్రబాబు సిఎం జగన్ చేస్తున్న అబివృద్దిని చూసి ఓర్వలేక పవన్‌కళ్యాణ్‌ను వుసిగొలుపుతున్నాడని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల వైఎస్ఆర్ జగనన్న కాలనీలను సిఎం నిర్మిస్తున్నారని అన్నారు.ప్రతి విషయంలో,ప్రతి పథకం కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికి చేరుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడం తగదని తెలిపారు. నిజమైన అభివృద్ధి చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిందా ,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరుగుతుందా తెలుసుకొని మాట్లాడాలని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రచార కమీటి కార్యదర్శి శాంతకుమారి,మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ముర్తుజా,జనార్ధన్, తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన వారికి అభినందనలు



**వింజమూరు,నవంబర్14,ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ గ్రామంలోని రాధాకృష్ణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వింజమూరులో నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు .పాఠశాలకు చెందిన జి.లోకేష్, కె.రాంచరణ్, కె.నిఖిల్, ఆర్.వినోద్, ఎం.వెంకటఅక్షిత్, వి.మధు, జి.జగదీష్‌లు అండర్ 14 యోగాలో ప్రతిభ కనపరిచారని ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ తెలిపారు. పాఠశాలకు మరిన్ని పేరుప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, ఉపాధ్యాయినిలు పి.విజయకుమారి, సుభాషిణి, పి.సీత, ఎం.మహాలక్ష్మి , లక్ష్మీప్రసన్న, టి.సురేష్, కృష్ణమూర్తి ,నజియా, గురుశేఖర్, సూరారామిరెడ్డి పాల్గొన్నారు

## సైరడ్‌లో ఉపాది శిక్షణ

**వెంకటాచలం నవంబర్ 14 ప్రభాతవార్త** వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో సైరడ్‌లో మొబైల్ సర్వీసింగ్,ఎయిర్ కండిషన్,,రిఫ్రిజేషన్,కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడునట్లు సైరడ్ డైరక్టర్ ఫణి కమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వయస్సు 18 నుంచి 45 సంవత్సరాలులోపు ఉండాలి.తెలుగు మాట్లడం, చదవటం,వ్రాయటం వచ్చి ఉంబవలెను.కోర్సు యెక్క కాల పరిమితి 30 రోజులు,ఉచిత బోజనం, వసతి సౌకర్యాలు కల్పించబడను.కోర్సులో చేరదలచిన 4 పాస్ పోర్టు,ఆదార్‌కార్డు,రేషన్‌కార్డు,విద్యార్దులు చదివి పత్రాలు తీసుకోని సైరడ్‌లో అందజేయవలెను.పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్‌లను 0861, 2383555,మరియు,8096220238,8247785086,7093528614,సప్రదించవలెను.


వార్త



రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం, మండలాలకు విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031